# రాష్ట్రంలో కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యం

- సంక్షేమ పథకాలతో ఇంటింటికీ లబ్ధి చేకూరింది
- ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలి
- తనకు సేవ చేసుకునే భాగ్యం కల్పించండి : కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి
- మేడ్చల్ మండలంలో ఎన్నికల ప్రచారం



మేడ్చల్ మండలంలోని నూతన్‌కల్ గ్రామంలో కార్యకర్తలతో కలిసి ప్రచారంలో పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి

మేడ్చల్ రూరల్, నవంబర్ 21: దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసిన సీఎం కేసీఆర్‌కు ప్రతి ఒక్కరు మద్దతుగా నిలిచి బీఆర్ఎస్ గెలుపునకు కృషి చేయాలని బీఆర్ఎస్ మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి, కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి పిలుపునిచ్చారు. మేడ్చల్ మండలంలోని బండమాదారం, నూతన్‌కల్, కోనాయిపల్లి, మైసిరెడ్డిపల్లి, లింగాపూర్, బర్మాజీగూడ, అక్బర్జాపేట, రాజబొల్లారం, ఘన్‌పూర్, పూడూర్, గోసాయిగూడ గ్రామాల్లో మంగళవారం మంత్రి మల్లారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రత్యేక రాష్ట్రం సిద్ధించిన అనంతరం సీఎం కేసీఆర్ ప్రణాళికా బద్ధంగా తెలంగాణను అభివృద్ధి చేసి.. దేశంలోనే అగ్రగామిగా నిలిపారని తెలిపారు. నేడు ఏ గ్రామంలో చూసినా సీసీ రోడ్లు, అంతర్గత డ్రైనేజీలు, వీధి దీపాలు, విశాలమైన లింకు రోడ్లు ఏర్పడ్డాయన్నారు. తెలంగాణ ప్రభుత్వం అందించిన ఇంటింటికీ తాగునీరు, రైతుబంధు, రైతు బీమా, ఆసరా పింఛన్లు, దళితబంధు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్.. తదితర పథకాలతో ఇంటింటికీ లబ్ధి చేకూరిందని తెలిపారు. ఈ ఎన్నికల్లో విజయం సాధించి.. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే సీఎం కేసీఆర్ రైతుబంధును ఎకరాకు సంవత్సరానికి రూ.12 వేలు అందించబోతున్నారని తెలిపారు. రెండు వేల పింఛన్‌ను మూడు వేలు చేస్తారని, అర్హులైన ఆడబిడ్డలకు రూ.3 వేల ఆర్థిక సహాయం, వంట గ్యాస్ రూ. 400లకే ఇవ్వనున్నామని తెలిపారు. ఇలాంటి పథకాలు అందించే సత్తా ఎవరికీ లేదన్నారు. ఎన్నికలు వచ్చాయని ఎవరో వచ్చి చెప్పిన మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. కాంగ్రెస్ నాయకులు ప్రజలకు చేసిందేమి లేదన్నారు. భగవంతుడి దయతో తనకు అన్ని సమకూరాయని, సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో మంత్రి పదవి చేపట్టానని, ఈ ఎన్నికల్లో గెలిపించి ప్రజలకు సేవ చేసుకునే అవకాశం కల్పించాలని, కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్‌ను గెలిపించాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రజితా రాజమల్లారెడ్డి, జడ్పీటీసీ శైలజా విజయనందరెడ్డి, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు నందారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్ యాదవ్, సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు విజయనందరెడ్డి, మాజీ జడ్పీటీసీ శైలజా హరినాథ్, వైఎస్ ఎంపీపీ వెంకటేశ్, సర్పంచులు శ్యామలా ప్రభాకర్‌రెడ్డి, కవితా జీవన్, శేఖర్, కరుణాకర్, లక్ష్మీ సంజీవ, మాంగ్యా నాయక్, బాబా యాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్, పీఏసీఎస్ చైర్మన్లు రణదీప్‌రెడ్డి, సురేశ్ రెడ్డి, నాయకులు రాజమల్లారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, అంతిరెడ్డి, భాగ్యరెడ్డి, నారాయణగౌడ్, దర్శన్, కుమార్, రవి నాయక్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీని భారీ మెజార్టీతో గెలిపించాలి : కేటీఆర్



మంత్రి కేటీఆర్‌ను కలిసిన శేరిలింగంపల్లి బీఆర్ఎస్ నాయకులు

కొండాపూర్, నవంబర్ 21 : శేరిలింగంపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి అరెకపూడి గాంధీని భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మంగళవారం ఆయన శేరిలింగంపల్లి ఇన్‌చార్జి చంద్రశేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులతో సమావేశమయ్యారు. శేరిలింగంపల్లిలో 2018 ఎన్నికల ఫలితాలను మరోసారి పునరావృతం చేయడంతో పాటు మెజార్టీని పెంచాలని సూచించారు. గతంలో ఇచ్చిన హామీలన్ని నెరవేర్చామని, అభివృద్ధితో పాటు ప్రజల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తున్న గాంధీని గెలిపించి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కానుకనందించాలన్నారు. గాంధీ విజయానికి ప్రత్యేకంగా కృషి చేస్తున్నట్లు ఈ సందర్భంగా శేరిలింగంపల్లి నాయకుల బృందం తెలిపింది. కేటీఆర్‌ను కలిసిన వారిలో సీనియర్ నాయకులు మిరియాల రాఘవరావు ఉన్నారు.

## ఎన్ఈఎస్ఏ అవార్డుకు ఎన్జీఆర్ఐ సైంటిస్ట్ ఎంపిక



సిటీబ్యూరో, నవంబర్ 21(నమస్తే తెలంగాణ) : భూగర్భ జలాల అన్వేషణ, క్రిటికల్ జోన్ రంగంలో ఎన్జీఆర్ఐ సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ తన్వీ ఆరోరా చేసిన పరిశోధనలకు జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చింది. నేషనల్ ఎన్విరాన్‌మెంట్ సైన్స్ అకాడమీ–న్యూఢిల్లీ ప్రదానం చేసే ఎన్ఈఎస్ఏ శ్రేష్ఠ సైంటిస్ట్ అవార్డుకు ఆమె ఎంపికయ్యారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో క్రిటికల్ జోన్ల అధ్యయనాలు, హైడ్రోజియోఫిజిక్స్ రంగంలో ఆమె చేసిన కృషికి ఈ అవార్డు వచ్చినట్లుగా ఎన్జీఆర్ఐ వర్గాలు వెల్లడించాయి.

## కుల వృత్తులను ఆదుకున్న ఘనత కేసీఆర్‌దే..



మత్స్యకార సంఘం సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ముఠా గోపాల్

ముషీరాబాద్, నవంబర్ 21 : కులవృత్తులకు పూర్వవైభం తీసుకువచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని ముషీరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ముఠా గోపాల్ అన్నారు. బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలుస్తున్న బీఆర్ఎస్‌కే గంగపుత్రులు అండగా నిలవాలని కోరారు. మంగళవారం ముషీరాబాద్ డివిజన్ పార్సిగుట్టలో ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా గంగపుత్రులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. పదేండ్లలో నగరంలో జరిగిన అభివృద్ధి, అమలవుతున్న సంక్షేమ పథకాలు, బస్తీల్లో కల్పించిన మౌలిక సదుపాయాలను గమనించి ప్రజలు బీఆర్ఎస్‌ను ఆదరించాలన్నారు. మోసపూరిత వాగ్ధానాలతో మరోమారు ప్రజల ముందుకు వస్తున్న కాంగ్రెస్, బీజేపీలను చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు.



బీఆర్ఎస్‌లో చేరి, మంత్రి కల్వకుంట్ల తారక రామారావును కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించి కృతజ్ఞతలు తెలుపుతున్న కాంగ్రెస్ నాయకుడు కేవల్‌సింగ్. చిత్రంలో నగర బీఆర్ఎస్ ఇన్‌చార్జి దాసోజు శ్రావణ్‌కుమార్, గోషామహల్ బీఆర్ఎస్ అభ్యర్థి నందకిశోర్ వ్యాస్, మాజీ కార్పొరేటర్ పరమేశ్వరిసింగ్

## మాస్టర్స్ టీటీ చాంపియన్‌షిప్

హైదరాబాద్, ఆట ప్రతినిధి : మొయినాబాద్ వేదికగా జరిగిన తొలి మాస్టర్ టేబుల్ టెన్నిస్ చాంపియన్‌షిప్‌లో కస్తూరి శ్రీవత్స చక్రవర్తి విజేతగా నిలిచాడు. మంగళవారం జరిగిన పురుషుల అండర్ 45–49 విభాగంలో చక్రవర్తి 11–10, 8–11, 11–5, 11–9తో నీలేశ్ వైద్‌పై విజయం సాధించి టైటిల్ సొంతం చేసుకున్నాడు. అండర్ 50–54 విభాగంలో మనోహర్ 11–10 11–10, 11–6తో సంతోశ్‌జైన్‌పై గెలిచాడు. మహిళల డబుల్స్‌లో మీను బాసక్, ప్రసున్న పరేఖ్ ద్వయం 11–10, 11–6, 8–11, 11–9తో సదియ, శ్రావణి జోడీపై గెలిచింది. పోటీల ముగింపు కార్యక్రమానికి టీటీఎఫ్ఐ కార్యదర్శి మణిందర్‌పాల్‌సింగ్, చైర్మన్ వివేక్ కోహ్లీ, టీఎస్‌టీటీఏ కార్యదర్శి నాగేందర్‌రెడ్డి హాజరయ్యారు.

## అవగాహన ఒప్పందం..



ఎమ్ఆర్‌సీఓజీ–ఎంఆర్‌సీపీసీహెచ్ శిక్షణను అందించేందుకు ప్రీమియం బర్నింగ్ సెంటర్ క్లౌడ్ నైన్, బ్రిటీష్ అసోసియేషన్ ఆఫ్ ఫిజీషియన్స్ ఆఫ్ ఇండియన్ ఆరిజన్ (బీఏపీఐఓ) ట్రైనింగ్ అకాడమీ సభ్యులు అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. మంగళవారం నగరంలో జరిగిన ఓ కార్యక్రమంలో ఎంఓయూపై రెండు సంస్థలు సంతకాలు చేశాయి. *– జూబ్లీహిల్స్,నవంబర్ 21*


**హైదరాబాద్ మహానగర పాలక సంస్థ**
**సూపరింటెండింగ్ ఇంజినీర్–M, L.B. నగర్ జోన్**

**NIT No. 28/SEM/LBNZ/GHMC/J2&J3/2023-24,** **అత్యవసర టెండరు ప్రకటన** **తేది: 20-11-2023**

**పని పేరు:** L.B.నగర్ జోన్, GHMCలో ఆహారం మరియు నీరు అరేంజ్‌మెంట్లు ఏర్పాటు చేయుట. **మొత్తం పనులు:** 01 పని. **మొత్తం రూ. 57,28,020/-** **బిడ్ల స్వీకరణకు ప్రారంభ తేది/చివరి తేది & సమయం:** డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 21–11–2023న మ|| 12.30 గం. బిడ్ దాఖలుకు ముగింపు తేది: 22–11–2023న మ|| 12.30 గం., సాంకేతిక బిడ్ తెరచు తేది: 22–11–2023న మ|| 12.45 గం., ధర బిడ్ తెరుచు తేది: 22–11–2023న మ|| 1.00 గం. **అధికారి పేరు & చిరునామా, ఫోన్ నెం:** SE–M, LBNZ, GHMC జోనల్ కార్యాలయం, గడ్డి అన్నారం, హైదరాబాద్. ashokreddy.v@gov.in, 9701362708. తదుపరి వివరాలను **https://tender.telangana.gov.in**లో చూడవచ్చును.

సం/– **సూపరింటెండింగ్ ఇంజినీర్–M,**
**DIPR RO.No. 8345-PP/CL/ADVT/1/2023-24, Dt: 21-11-2023** **L.B. నగర్ జోన్, GHMC.**


# అంతా గులాబీమయం

- మాగంటి సమక్షంలో కారెక్కిన 100 మంది యువకులు
- బీఆర్ఎస్ విజయానికి సంకేతమిది : మాగంటి



జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సమక్షంలో పార్టీలో చేరిన 100 మంది యువకులు

వెంగళరావునగర్, నవంబర్ 21 : అంతా గులాబీ మయం.. ఎటు చూసినా గులాబీ జెండా రెపరెపలే.. బీఆర్ఎస్ జూబ్లీహిల్స్ అభ్యర్థి, ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ప్రచారానికి మంగళవారం అపూర్వ స్పందన లభించింది. అడుగడుగునా మాగంటికి మద్దతుగా నిలిచి కదం తొక్కారు. రహ్మత్‌నగర్ డివిజన్ శ్రీరామ్ నగర్ చౌరస్తాలో ప్రహ్లద్ ఆధ్వర్యంలో రహ్మత్‌నగర్‌కు చెందిన యువకులు మాగంటి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. 100 మంది యువకులకు గులాబీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మాట్లాడుతూ.. రాష్ట్రాభివృద్ధి, సమర్థవంతమైన పాలనను ముఖ్యమంత్రి కేసీఆర్ అందించారని పేర్కొన్నారు. రాష్ట్రానికి నిజమైన సేవలందించే కేసీఆర్ నాయకత్వాన్ని బలపర్చాలన్నారు. గులాబీమయమైన ప్రాంతాలను చూస్తుంటే బీఆర్ఎస్ విజయానికి సంకేతమన్నారు. ఓటు హక్కును అందరూ తప్పనిసరిగా ఉపయోగించుకోవాలని, మంచి నాయకుడైన కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్‌కు పట్టం కట్టాలని కోరారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశానని, ఈ అభివృద్ధిని కొనసాగించేందుకు కారు గుర్తుకు ఓటెయ్యాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. నామా వినోద్, సయ్యద్ ఖాజా మొహిన్, సి.మధుసూదన్ రావు, కోట్ల సతీశ్ పటేల్, బి.జగదీశ్, ఎన్.సంతోష్, జె.పి. రెడ్డి, సి.శివకుమార్, కోట్ల శ్రీకాంత్, సి.శ్రీకాంత్ రావు, దాతు, శ్రీను, ఎం.ప్రవీణ్‌యాదవ్ మాగంటి సమక్షంలో కారెక్కారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ నాయకులు నజీర్, నాగరాజు, అరుణ్, రాకేశ్, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


**बैंक ऑफ़ इंडिया**
**బ్యాంక్ ఆఫ్ ఇండియా**
**హెడ్ ఆఫీస్, రికవరీ శాఖ.**

**బహిరంగ ప్రకటన**

దిగువ రుణగ్రహీత కంపెనీ M/s. రుడ్విన్ ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు సంబంధిత ప్రమోటర్/డైరెక్టర్‌ను రివ్యూ కమిటీ ఆఫ్ విల్‌ఫుల్ డిఫాల్టర్ ద్వారా నిర్ధారణకు లోబడి 16–10–2023 తేదీగల ఐడెంటిఫికేషన్ కమిటీ ఆఫ్ విల్‌ఫుల్ డిఫాల్టర్ యొక్క ఉత్తర్వు ప్రకారం ఉద్దేశపూర్వక ఎగవేతదారుగా బ్యాంక్ ప్రకటించినది. ఉద్దేశపూర్వక ఎగవేతదారుగా ప్రకటించుటపై తమ సబ్‌మిషన్ దాఖలు చేయుటకు లేదా కాంట్రాక్చువల్ బకాయిలు తిరిగి చెల్లించుటకు వారికి వీలు కల్పించే సదరు ఉత్తర్వు వివరాలుగల IC–2 తేది 06–11–2023 నోటీసును బ్యాంక్ జారీ చేసినది. ఈ నోటీసులు స్పీడ్ పోస్ట్/రిజిస్టర్డ్ పోస్టు ద్వారా లభ్యతలోగల పోస్టల్ చిరునామాకు పంపబడినవి మరియు అవి అన్నీ బట్వాడా చేయబడకుండానే మాకు వాపసు వచ్చినవి. రుణగ్రహీత కంపెనీ మరియు సంబంధిత ప్రమోటర్/డైరెక్టర్ వివరాలు దిగువ విధంగా ఉన్నాయి:

| క్ర.సం. | రుణగ్రహీత కంపెనీ/ప్రమోటర్/డైరెక్టర్ పేరు | చిరునామా |
|---|---|---|
| 1. | **M/s. రుడ్విన్ ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్** (రుణగ్రహీత కంపెనీ) | చిరునామా: 8–2–601/A/3/4, ప్లాట్ నెం. 221/A, 3వ అంతస్తు, పంచవటి కాలనీ, బంజారా హిల్స్, రోడ్ నెం. 10, హైదరాబాద్, రంగారెడ్డి–500 034. |
| 2. | **శ్రీ విక్రమ్ పిల్లారిశెట్టి** (ప్రమోటర్ డైరెక్టర్) | చిరునామా: ఫ్లాట్ నెం. 403, బాలాజీ బ్లాసమ్, రవీంద్రనాథ్ కో–ఆపరేటివ్ సొసైటీ, కావూరి హిల్స్, మాధాపూర్, హైదరాబాద్–500 081. |
| 3. | **శ్రీమతి అర్వింద పిల్లారిశెట్టి** (ప్రమోటర్ డైరెక్టర్) | చిరునామా: ఫ్లాట్ నెం. 303, బాలాజీ బ్లాసమ్, రవీంద్రనాథ్ కో–ఆపరేటివ్ సొసైటీ, కావూరి హిల్స్, మాధాపూర్, హైదరాబాద్–500 081. |

ఇప్పుడు, ఈ నోటీసు ప్రచురణ ద్వారా, నోటీసును సేకరించుకొనుటకు మా బ్యాంక్ ఆఫ్ ఇండియా, బాచుపల్లి శాఖను సంప్రదించాల్సిందిగా మరియు ఈ ప్రచురణ నుండి 15 రోజులలోగా ప్రతిస్పందించాల్సిందిగా పైన తెలిపిన వ్యక్తులు అందరికీ మరలా ఒకసారి సూచించడమైనది. 15 రోజులలోగా ఎట్టి ప్రతిస్పందన మాకు అందనట్లయితే, నోటీసు అందజేయబడినదని పరిగణించబడుతుంది మరియు భావించబడుతుంది మరియు ప్రతివాదం చేసుకోవడానికి వారికి ఏమీ ఉండదు మరియు ఈ విషయంలో తదుపరి ముందుకు సాగుటకు బ్యాంక్ కొనసాగుతుంది.

**అసిస్టెంట్ జనరల్ మేనేజర్, రికవరీ శాఖ, H.O.**